NIZAMABAD EDITION

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ ఆదివారం 14 జూన్ 2026 సంపుటి : 16 సంచిక : 131 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం అధిక జ్యేష్ఠ మాసం గ్రీష్మ ఋతువు ఉత్తరాయణం ప్రదోష వ్రతం సూర్యోదయం : 5.25, సూర్యాస్తమయం 6.28, చంద్రోదయం చంద్రాస్తమయం 3.20-3.38 బహుళ ద్వాదశి సా. 4.11 వరకు తదుపరి త్రయోదశి నక్షత్రం యోగం అతిగండ రా. 7.25 వరకు తదుపరి సుకర్మ భరణి రా. 1.51 వరకు తదుపరి కృత్తిక కరణం తైతుల సా.4.11 వరకు తదుపరి గరజి రా.3.06 వరకు తదుపరి వణజి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528


# ఇందిరమ్మ ఇసుక పక్కదారి



- లబ్ధిదారులు బుక్ చేసుకున్నా అందని వైనం
- వే బిల్లులు తీసుకొని మధ్యలోనే మాయమవుతున్న ట్రాక్టర్లు
- అందినకాడికి దోచుకుంటున్న అక్రమార్కులు
- పొతంగల్ మండలంలో ఆగని ఇసుక దోపిడీ

పొతంగల్ మండలంలో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చేరాల్సిన ఇసుకను పక్కదారి పట్టించి అందినకాడికి దోచుకుంటున్నారు. అధికారుల కండ్లు కప్పి ఇసుక దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. దీంతో ఇసుక అందక లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. పొతంగల్ ఇసుక క్వారీల నుంచి వర్ని, రుద్రూర్ మండలాల్లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, సొంతంగా ఇండ్లు కట్టుకునే వారు 'మన ఇసుక వాహనం' యాప్ ద్వారా ఇసుకను బుక్ చేసుకుంటున్నారు.

దీంతో అధికారులు లబ్ధిదారులు బుక్ చేసుకున్న ఇసుకను పంపించేందుకు వేబిల్లులను ట్రాక్టర్ డ్రైవర్లకు ఇచ్చి పంపిస్తున్నారు. పంపించిన ఇసుక ట్రాక్టర్లలో సగానికి పైగా మధ్యలోనే మాయమవుతుండడం గమనార్హం. లబ్ధిదారులు చెప్పిన ఓటీపీ ద్వారా ఒకటి రెండు ఇసుక ట్రాక్టర్లు మాత్రమే వారికి చేరుతున్నారు. దీంతో మిగతా ఇసుక ట్రాక్టర్లు ఎప్పుడొస్తయోనని లబ్ధిదారులు ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొన్నది. తమకు రావాల్సిన ఇసుక దోపిడీకి గురవుతున్నది, అక్రమార్కులు మాయం చేశారని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. తమ గోడును ఎవరికి చెప్పుకోవాలో తెలియలేని పరిస్థితిలో ఉంటున్నారు.

**వందల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లు మాయం!**

లబ్ధిదారులు బుక్ చేసుకున్న ఇసుకను కొందరు ట్రాక్టర్ డ్రైవర్లు బయట అక్రమంగా అమ్ముకొని సొమ్ముచేసుకుంటున్నారు. సొమ్మొకడిది సోకొకడిది అన్నట్లు వందల సంఖ్యలో ఇసుక ట్రాక్టర్లను లబ్ధిదారులకు చేరకుండా మాయం చేస్తున్నారు. తాము బుక్ చేసుకున్న ఇసుక తమకు చేరేలా చూడాలని లబ్ధిదారులు అధికారులను కోరుతున్నారు.

# స్క్రీన్ ప్లేని తలపించిన 'ఆపరేషన్ కవచ్'



- 'పోకిరి' స్టైల్లో దొంగను పట్టుకున్న కామారెడ్డి పోలీసులు!
- ఆపరేషన్ కవచ్' పంజా.. గంటల్లోనే చోరీ కేసు ఛేదన - నిందితుడి అరెస్ట్, సొత్తు స్వాధీనం
- డయల్-100 అలర్ట్... కంట్రోల్ రూమ్ కమాండ్.. పక్కా స్కెచ్‌తో దొంగను పట్టుకున్న కామారెడ్డి పోలీసులు
- నేరస్థులకు నిద్రలేకుండా చేస్తున్న 'ఆపరేషన్ కవచ్'.. గంటల వ్యవధిలోనే దొంగను కటకటాల వెనక్కి నెట్టిన పోలీసులు.
- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర,

# నిజాంసాగర్‌లో విషాదం !

- ఇద్దరు పిల్లలను ప్రాజెక్టులోకి తోసేసి తండ్రి ఆత్మహత్య
- కుటుంబ కలహాలతో మనస్తాపం చెంది బలవన్మరణం..
- మృతదేహాలను వెలికితీసిన ఎన్డీఆర్ఎఫ్ బృందం
- మృతుల స్వస్థలం సంగారెడ్డి జిల్లా నిజాంపేట

**నిజాంసాగర్**





విహారయాత్రకు వెళ్తున్నామని సంబురపడిన ఆ చిన్నారులు తండ్రితోపాటు విగతాజీవులుగా మారారు. కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెందిన ఓ తండ్రి క్షణికావేశంలో తన ఇద్దరు పిల్లలను నిజాంసాగర్ ప్రాజెక్టులోకి తోసేసి, తానూ బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ హృదయవిదారకమైన ఘటన శుక్రవారం చోటుచేసుకున్నది. బాన్సువాడ సీఐ తిరుపయ్య, నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండల కేంద్రానికి చెందిన బోయి కృష్ణ(34), తన భార్య బోయి సవిత, వారి కుమారుడు రక్షిత్(9), కూతురు అనన్య(5) తో కలిసి పటాన్‌చెరువు సమీపంలోని రాంచంద్రపురం ప్రాంతంలో మూడు నెలలుగా నివాసం ఉంటున్నారు. మొన్నటి వరకు నిజాంపేటలో ఉంటున్న వీరి ఇల్లు కూలిపోవడంతో అద్దెకు తీసుకున్న ఇంట్లో సామగ్రిని ఉంచి బతుకుదెరువు కోసం వెళ్లారు. కృష్ణ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తుండగా, భార్య సవిత ఓ టిఫిన్ సెంటర్‌లో పనిచేస్తూ బతుకీడుస్తున్నారు. ప్రతిరోజూ భార్యభర్త మధ్య గొడవ చోటుచేసుకునేది. గురువారం ఉదయం కృష్ణ తన ఇద్దరు పిల్లలను బయటికి తీసుకువెళ్తున్నట్లు ఇంట్లో చెప్పాడు. పిల్లలకు మాత్రం టూర్‌కు వెళ్తున్నామని చెప్పి వారిని నిజాంసాగర్ ప్రాజెక్టు వద్దకు తీసుకువచ్చాడు. ప్రాజెక్టు వద్ద సెల్ఫీలు తీసుకుని, వారికి భోజనం తినిపించి, అక్కడే కాసే పు సేదదీరారు. అనంతరం ప్రాజెక్టు 20వ వర ద గేటు వద్ద ఆరేపల్లి శివారులో తెప్పపై పిల్లలను కూర్చోబెట్టుకొని ప్రాజెక్టు నీటి మధ్యలోకి తీసుకెళ్లాడు. అక్కడ పిల్లలిద్దరినీ నీటిలోకి తోసేసి, తాను కూడా ఆత్మహత్య చేసుకుంటున్నానంటూ అల్లుడు నవీన్‌కు ఫోన్ చేసి నీటిలోకి దూకేశాడు. మృతుడి అన్న సాయిలు ఫిర్యాదు మేరకు ఎస్సై శివకుమార్ శుక్రవారం ఉదయం ప్రాజెక్టు వద్దకు చేరుకొని బాన్సువాడ అగ్నిమాపకశాఖ, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు. కృష్ణ, రక్షిత్, అనన్య మృతదేహాలు లభ్యం కావడంతో వాటిని ఒడ్డుకు చేర్పించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ దవాఖానకు తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు చనిపోవడం స్థానికులను కంటతడి పెట్టించింది.

# రాఘవపూర్‌లో వడ్ల కొనుగోళ్ల ముగింపు కార్యక్రమం

**రైతుల సహకారం, అధికారుల సమన్వయంతో విజయవంతంగా పూర్తైన ధాన్యం సేకరణ ప్రక్రియ**

**కామారెడ్డి, రూరల్ జూన్ 13 (ప్రజాజ్యోతి) :** కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రంలో ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన వడ్ల కొనుగోళ్లు విజయవంతంగా పూర్తికావడంతో శనివారం ఘనంగా ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ రైతులు అధిక సంఖ్యలో తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించగా, ప్రభుత్వం కల్పించిన మద్దతు ధర రైతులకు ఆర్థిక భరోసాను కల్పించిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వ్యవసాయం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటిదని, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న ధాన్యం కొనుగోలు కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేందుకు కొనుగోలు కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.



రాఘవపూర్ గ్రామ రైతులు పండించిన ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించడం వల్ల మధ్యవర్తుల ప్రమేయం తగ్గి రైతులకు ప్రయోజనం చేకూరిందన్నారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం అభినందనీయమన్నారు. గ్రామంలోని రైతులు కూడా కొనుగోలు కేంద్రం పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన, రవాణా వంటి అంశాల్లో అధికారులు సమర్థవంతంగా వ్యవహరించారని తెలిపారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడం వల్ల సమయానికి ధాన్యం విక్రయించగలిగామని పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులు కూడా ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు వ్యవసాయ అనుబంధ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని, రైతు కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని కార్యక్రమంలో పలువురు కొనియాడారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యం మరింత పెరగాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా గ్రామ పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం గ్రామస్థాయిలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలోని రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. వడ్ల కొనుగోళ్ల ముగింపు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్‌తో పాటు గ్రామ పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం రైతులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా పూర్తవడంపై హర్షం వ్యక్తం చేశారు. రైతుల శ్రమకు తగిన గుర్తింపు లభించేలా ప్రభుత్వం చేపడుతున్న ధాన్యం కొనుగోలు కార్యక్రమాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని, రాఘవపూర్ కొనుగోలు కేంద్రం విజయవంతమైన నిర్వహణ అందుకు నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# గవర్నమెంట్ స్కూల్ ముద్దు ప్రైవేట్ స్కూల్ వద్దు గ్రామ సర్పంచ్ రోహిత్ గౌడ్



ఇందల్వాయి ( ప్రజా జ్యోతి) జూన్. 13 ఇందల్వాయి మండల కేంద్రంలో డోన్కల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ రోహిత్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రవేట్ స్కూల్ వద్దు గవర్నమెంట్ స్కూల్ ముద్దు అనే నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామంలోని తండాలు కాలనీలలో తిరుగుతూ గ్రామ ప్రజలకు ప్రభుత్వ పాఠశాలల ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సంక్షేమ సదుపాయాలు అందుతున్నాయని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని ఆయన కోరారు. ప్రైవేట్ పాఠశాలల్లో చదివించడం వల్ల పేద మధ్య తరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం సర్పంచ్ రోహిత్ గౌడ్ మాట్లాడుతూ మన ప్రభుత్వం ఏర్పాటు చేసిన పాఠశాలలోనే పిల్లలను చదివించడం ఎంతో గొప్ప విషయం ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యత మైన ఉపాధ్యాయులు మెరుగైన వసతులు విద్యార్థుల అభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి అందువల్ల ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలను ఆదరించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ యువకులు తల్లిదండ్రులు వీడీసీ సభ్యులు ప్రతి ఒక్కరు పాల్గొన్నారు

# గర్గుల్ గ్రామాభివృద్ధికి మరో మైలురాయి

**ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో రూ.15 లక్షల సీసీ రోడ్డు పనులకు శ్రీకారం**

**గ్రామ ప్రజల సౌకర్యాలే లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు :**

**సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్**

**కామారెడ్డి రూరల్, జూన్ 13 (ప్రజాజ్యోతి):** కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో గ్రామాభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎన్‌ఆర్‌ఈజీఎస్) నిధుల కింద రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శనివారం ఘనంగా శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ చేతుల మీదుగా పనులు ప్రారంభం కాగా, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామంలో అనేక సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ఈ సీసీ రోడ్డు నిర్మాణం ఎంతో ఉపయోగకరంగా మారనుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా వర్షాకాలంలో బురద, నీటి నిల్వల కారణంగా ఇబ్బందులు పడుతున్న ప్రజలకు ఈ రోడ్డు నిర్మాణం ఎంతో ఉపశమనం కలిగించనుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధే తమ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, గ్రామంలోని ప్రతి వీధి అభివృద్ధి చెందే వరకు తమ ప్రయత్నాలు కొనసాగుతాయని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సద్వినియోగం చేస్తూ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు.



గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల ద్వారా అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రజల రాకపోకలు సులభతరం కావడంతో పాటు గ్రామ సౌందర్యం కూడా పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న పీఎస్ఎస్ వైస్ చైర్మన్ శంకర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను చేపట్టడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న నిధులను పారదర్శకంగా వినియోగించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్ గౌడ్, లింబాద్రి మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులు జరిగితేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు. గ్రామ ప్రజల మద్దతుతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. ఉప సర్పంచ్ ప్రవీణ్, మాజీ సర్పంచ్ నర్సింలు, సాయ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామ పెద్దలు రాజా గౌడ్, యదా గౌడ్, భీమ్ రెడ్డి, కిష్ట రెడ్డి, నరస రెడ్డి, అశోక్ రెడ్డి, లింగం, ఏసు స్వామి, నిస్సీ, ప్రశాంత్ తదితరులు మాట్లాడుతూ గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణం ఎంతో అవసరమైందని, ప్రజల చిరకాల కోరిక నెరవేరుతోందని సంతోషం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్వామి, శ్రీనివాస్, కిషోర్, భాను, రాజేష్ రెడ్డి, నారాయణ, నవీన్ రెడ్డి, తిరుపతి, మితితో పాటు గ్రామ మహిళలు, యువకులు, రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పనుల ప్రారంభానికి ముందు ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. అనంతరం నాయకులు, గ్రామ పెద్దలు పనుల స్థలాన్ని పరిశీలించి నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాన్ని చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

గ్రామ ప్రజలు మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణం పూర్తయితే వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని, విద్యార్థులు పాఠశాలలకు, రైతులు వ్యవసాయ పనులకు, ప్రజలు రోజువారీ రాకపోకలకు సౌకర్యవంతంగా ప్రయాణించగలరని తెలిపారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన మరిన్ని పనులు కూడా త్వరలో చేపట్టాలని కోరారు. రూ.15 లక్షల వ్యయంతో చేపడుతున్న ఈ సీసీ రోడ్డు నిర్మాణం గర్గుల్ గ్రామ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలవనుందని, గ్రామ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించనుందని కార్యక్రమంలో పాల్గొన్న పలువురు అభిప్రాయపడ్డారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ ప్రజలు సమిష్టిగా ముందుకు సాగాలని సంకల్పం వ్యక్తం చేశారు.

# అంగరంగ వైభవంగా భూలక్ష్మీ మాత వార్షికోత్సవం



**బీబీపేట్ ప్రజా జ్యోతి జూన్ 13** బీబీపేట మండల కేంద్రంలో శ్రీ భూలక్ష్మీ మాత 12వ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఇట్టి వార్షికోత్సవంలో భాగంగా శనివారం రోజున ఉదయం 8.00 గం. లకు అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అనంతరం కటకం శ్యామ్ సుందర్ శర్మ చేతుల మీదుగా భూ లక్ష్మి మాతా నారాయణ స్వామి వార్లకు అంగరంగ వైభోవంగా కళ్యాణ మహోత్సవం జరిపించడం జరిగింది. అనంతరం అమ్మ వారికి మహిళలు ఓడి బియ్యం పోయడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం 1.00 గం. లకు అన్నదానం కార్యక్రమం జరిపించడం జరిగింది. మధ్యాహ్నం 3.00 గం. లకు నుండి ఐలయ్య కళా బృందం వారిచే ఒగ్గు కథా కాలక్షేపం చెప్పించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ ఉప్పల సాత్విక సాయి, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్, వివిధ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు, భూలక్ష్మీ దేవాలయ కమిటీ సభ్యులు, మున్నూరుకాపు బంధావులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐకెపి నిర్లక్ష్యం రైతుల ఆత్మహత్యలకు దారి

చెప్పింది ఒకటి చేసింది ఒకటి ఐకెపి ఎపిఎం సీసీ.సీఎ ల నిర్లక్ష్యం రైతుల ఆత్మహత్యలకు దారి

ఇందాల్వాయి మండలం డోన్కల్ గ్రామ రైతుల గోస మీడియా సమావేశంలో వెల్లడి దొనకల్ గ్రామంలో ఐకెపి వరి కొనుగోలు కేంద్రం నుండి గ్రామ రైతులు మోహన్ రెడ్డి,,శ్రీకాంత్ కొనుగోలు కేంద్రంలో తూకంలో భారీ మోసాలు జరిగాయని ఈనెల 11వ తేదీన రైతులు నిజాంబాద్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి జరిగిన మోసాన్ని రైస్ మిల్లర్ల నిర్వాహకాలపై రైతులు కలెక్టర్కు విన్నవించారు నిజామాబాద్ డిఆర్డిఏ పిడిని కలిసి తూకం లో జరిగిన మోసాలు నిబంధనలకు విరుద్ధంగా రైస్ మిల్లర్లు బస్తాలపై అదనపు తూకం చేస్తున్నారని డోనకల్ గ్రామానికి చెందిన రైతులు లిఖితపూర్వకంగా అధికారులకు ఫిర్యాదు చేశారు నిబంధనల ప్రకారం కాకుండా ప్రతి బస్టాప్ గన్ని బ్యాగ్ సంచి బరువుతో కలిపి 41 కిలోలు ఎనిమిది గ్రాములు తూకం వేయాలి ఇందులో సంచి బరువు కిలో 8 గ్రాములు నిర్ణయించి 40 కిలోల ధాన్యం లెక్కించాల్సి ఉంటుంది కానీ సదర్ ఐకెపి కేంద్రం మరియు రైస్ మిల్లు నిర్వాహకులు కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా ప్రతి బస్తా పై అదనంగా నాలుగు కిలోల చొప్పున తరువు తీస్తున్నారని దీనివల్ల మొత్తంగా 1352 కిలోల ధాన్యాన్ని నష్టపోయానని మీడియాతో మోహన్ రెడ్డి అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పట్ల ఎంతో పారదర్శకంగా ఉంటూ ప్రభుత్వ నిబంధన ప్రకారం కొనుగోలు చేయాల్సిందిగా ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని తుంగతుర్తి ఐక్యప అధికారులు రైస్ మిల్లర్లు కలిసి కుమ్మక్కై ఆరు కాలం కష్టపడి పండించిన రైతులను నట్టేట మునిస్తున్నారని వారు మీడియా ముందు ఆవేదన వ్యక్తం చేశారు



ఇప్పటికైనా దొనకల్ గ్రామ రైతులను జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వం వెంటనే స్పందించి జరిగిన నష్టాన్ని రేస్మిల్లాల నుండి ఇప్పించాల్సిందిగా రైతులందరూ ముక్తకంఠంతో ప్రభుత్వ అధికారులను కోరుచున్నారు లేనియెడల రైతులందరూ కలిసి ముక్కుమ్మడిగా జాతీయ రహదారి ముట్టడిస్తామని న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం కొనసాగుతుందని వారు మీడియా ముందు వాపోయారు ఇట్టి విషయమై ఐకెపి ఎపిఎం ను మీడియా వివరణ కోరగా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకుని సమాధానం దాటవేశారు ఈ కార్యక్రమంలో డోన్కల్ గ్రామ రైతులు మోహన్ రెడ్డి శ్రీకాంత్ భాస్కర్ ఎల్లయ్య స్వామి పాల్గొన్నారు

# బైరాపూర్‌లో విషాదం.. కడుపునొప్పితో బాధపడుతున్న ఉద్యోగి మృతి



**బీర్కూర్, ప్రజా జ్యోతి, జూన్ 13:** బీర్కూర్ మండలం బైరాపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పందుల సాయిలు (48) తీవ్ర కడుపునొప్పి బాధలను భరించలేక శుక్రవారం అర్ధరాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం సాయిలు గత ఆరు నెలలుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. పలుమార్లు వైద్యం చేయించుకున్నప్పటికీ ఆరోగ్య పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. గత మూడు రోజులుగా నొప్పి మరింత ఎక్కువ కావడంతో శు క్రవారం రాత్రి ఇంట్లోని వంటగదిలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి పంపించారు. మృతుడు ఇరిగేషన్ శాఖలో నిజాంసాగర్ కెనాల్ డిస్ట్రిబ్యూటర్ నంబర్--20 కాలువపై లష్కర్‌గా గత మూడు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా, సాయిలు భార్య మూడేళ్ల క్రితమే మృతి చెందగా, అతనికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రైవేట్ స్కూల్ బస్సులు భద్రమేనా..?

**రెండు రోజుల్లో పాఠశాలలు ప్రారంభం**
**బస్సుల ఫిట్నెస్ భద్రమేనా**
**డ్రైవర్ లైసెన్స్ ఆరోగ్యం**
**ఆదమరిస్తే ప్రైవేట్ బస్సు పై వేటు**

**రామారెడ్డి జూన్ 13 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా విధానం 2026-27 సంవత్సరానికి గాను ఈనెల 12న తెలుసుకోవలసిన పాఠశాలలు 15 కు పొడిగించిన విషయం అందరికీ తెలిసిన విషయమే అయితే ఈ నెల 15న సోమవారం పాఠశాలలు తెచ్చుకొని ఉన్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భద్రతపై

**ప్రైవేట్ స్కూల్ బస్సులు భద్రమేనా..?**

పిట్ నెస్ లేని ప్రైవెట్ స్కూల్ బస్సులు రోడ్డెకితే వెంటనే సిజ్ చేస్తారు. ఈ విషయంపై యాజమాన్యం పూర్తి నిబద్ధతతో ఫిట్నెస్ ని సరి చూసుకోవడం మంచిది.వేసవి సెలవుల కారణంగా స్కూల్ బస్సుల పిట్ నెస్ పై దృష్టి సరించి పట్టుపడితే ప్రైవెట్ స్కూల్ బస్ ల పై కేసులు తప్పవు.జిల్లాలోని వేసవి సెలవుల కారణంగా పాఠశాలలు మూత పడగా ప్రైవెట్ స్కూల్ బస్సులు ఎక్కడికక్కడే ఉండిపోయాయి,మరి కొన్ని శుభాకార్యలకు,విహారాయత్రాలకు ప్రైవెట్ స్కూల్ బస్సులనూ అద్దెలకు ఇవ్వడంతో తాజాగా అవి కూడా పిట్నెస్ సమస్యలకు తలెత్తాయని ఏ ఐ ఎస్ బి ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నేల 15 నుంచి పాఠశాలలు పునః ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రైవెట్ స్కూల్ బస్సులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించిన తర్వాతే ఆర్టిఏ అధికారులు రోడ్డుపైకి అనుమతించాలి.చాలా రోజులుగా కొన్ని బస్సులనూ నడపకపోవడంతో ప్రమాదలకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు.ఇకపై ప్రైవెట్ స్కూల్ కు చెందిన అర్హత సామర్థ్యం,డొక్కు బస్సులు 15 సంవత్సరాలు దాటి ఉన్న బస్సులు రోడ్డెకితే ఆర్టిఏ అధికారులు వెంటనే ఆ బస్సులను సిజ్ చేయాలనీ పేర్కొన్నారు. ఇంకో రెండు రోజులల్లో పాఠశాలలు పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆర్టిఏ రవాణా శాఖ అధికారులు ప్రైవెట్,స్కూల్,కళాశాలల యాజమాన్యలతో బస్సుల పిట్నెస్ తప్పనిసారి వెంటనే చేయుంచుకొవాలని అవగహన కల్పించాలని అధికారులను కోరారు. లేని యెడల ఆ బస్సులను వెంటనే సిజ్ చేయాలని ఆర్టిఏ అధికారులను కోరారు. ఈ నిబంధనలు తప్పనిసరి ప్రైవెట్ స్కూల్ బస్సులకు తప్పనిసరిగా పసుపు రంగు వేయించడంతో పాటు నాలుగు వైపుల స్కూల్ పేరు ఫోన్ నెంబర్ కనిపించే విధంగా ఉండాలి.డ్రైవర్ కు ఐదు ఏళ్ల సీనియర్టీతో పాటు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి.డ్రైవర్ వివరాలను జిల్లా రవాణా అధికారులకు తీయలియజేయాలి. బస్సు క్లినర్లు కొత్త వ్యక్తులు స్కూల్ బస్సులను నడుపారాదు.బస్సులలో తప్పనిసరిగా ఫస్ట్ ఏయిడ్ బాక్స్ తో పాటు శానిటైజర్ అందుబాటులో ఉంచాలి.బస్సులో డ్రైవర్ కు కనపడేలా ఇరువైపులా అద్దాలు,ఎమర్జెన్సీ డోర్ ఉంచాలి.బస్సుల డ్రైవర్ ఆరోగ్య పరిస్థితి పై వైద్యులతో హేల్త్ ధ్రువీకరణ పత్రాన్ని అందించాలి.అగ్ని ప్రమాదాలు సంబావించినప్పుడు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ఫైర్ ఎక్సిటింగ్ విషర్ లు ఉంచాలి. లేని యెడల ఆ ప్రైవెట్ స్కూల్ బస్సులను వెంటనే ఆర్ టి ఏ అధికారులు సిజ్ చేయాలని కోరారు.




# బిడ్డల ప్రాణాలతో చెలగాటం వద్దు.!

**ఫిట్‌నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులు రోడ్డెక్కితే వెంటనే సీజ్ చేయాలి**
**పాఠశాలలు తెరుచుకునే వేళ రవాణా శాఖ ప్రత్యేక తనిఖీలు చేపట్టాలి**
**విద్యార్థుల భద్రత విషయంలో రాజీ పడొద్దు :**
**ఏఐఎస్‌బి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బైరాపూర్ రవీందర్ గౌడ్**







**కామారెడ్డి, రూరల్ జూన్ 13 (ప్రజాజ్యోతి ):** మరో రెండు రోజుల్లో పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులను తరలించే ప్రైవేట్ స్కూల్ బస్సుల భద్రతపై జిల్లా రవాణా శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ (ఏఐఎస్‌బి) ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బైరాపూర్ రవీందర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఫిట్‌నెస్ లేని, భద్రతా ప్రమాణాలు పాటించని ప్రైవేట్ స్కూల్ బస్సులు రోడ్డెక్కితే వాటిని వెంటనే సీజ్ చేసి యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, వేసవి సెలవుల కారణంగా గత రెండు నెలలుగా అనేక ప్రైవేట్ స్కూల్ బస్సులు నిలిపివేయబడ్డాయని, మరికొన్ని బస్సులు వివాహాలు, శుభకార్యాలు, విహారయాత్రల కోసం అద్దెలకు వెళ్లాయని తెలిపారు. ఈ పరిస్థితుల్లో వాహనాల యాంత్రిక సామర్థ్యం, బ్రేకులు, టైర్లు, స్టీరింగ్ వ్యవస్థ, భద్రతా పరికరాల పనితీరుపై సందేహాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. సరైన ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించకుండా ఈ బస్సులను విద్యార్థులతో నింపి రోడ్డుపైకి పంపడం ప్రమాదకరమని హెచ్చరించారు.

గతంలో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో స్కూల్ బస్సుల ప్రమాదాలు చోటు చేసుకున్న విషయాన్ని గుర్తు చేస్తూ, ప్రతి ప్రమాదం వెనుక నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనే ప్రధాన కారణమని ఆయన అన్నారు. విద్యార్థుల భద్రత విషయంలో చిన్న పొరపాటు కూడా పెద్ద విషాదాలకు దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి బస్సుకు ఫిట్‌నెస్ తప్పనిసరి పాఠశాలలు ప్రారంభమయ్యే ముందు జిల్లా రవాణా శాఖ అధికారులు అన్ని ప్రైవేట్ స్కూల్, జూనియర్ కళాశాలలకు చెందిన బస్సులపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఆయన కోరారు. ప్రతి వాహనానికి ఫిట్‌నెస్ సర్టిఫికెట్, బీమా, కాలుష్య నియంత్రణ ధ్రువీకరణ పత్రాలు, అనుమతులు, పన్నుల చెల్లింపుల వివరాలు పరిశీలించాలని సూచించారు. ఫిట్‌నెస్ పరీక్షలో విఫలమైన వాహనాలను రోడ్డెక్కనివ్వకుండా తక్షణమే నిలిపివేయాలని అన్నారు. 15 సంవత్సరాలు దాటిన పాత బస్సులు, ప్రమాదకర స్థితిలో ఉన్న డొక్కు వాహనాలు విద్యార్థుల రవాణాకు వినియోగిస్తే వెంటనే సీజ్ చేసి యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డ్రైవర్ల అర్హతలపై కూడా నిఘా అవసరం

స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్లు కనీసం ఐదేళ్ల అనుభవం కలిగి ఉండాలని, హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని రవీందర్ గౌడ్ పేర్కొన్నారు. డ్రైవర్ల పూర్తి వివరాలను జిల్లా రవాణా శాఖ వద్ద నమోదు చేయాలని, వారి ఆరోగ్య పరిస్థితిపై వైద్యుల నుంచి ఫిట్‌నెస్ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని సూచించారు.

అనుభవం లేని వ్యక్తులు, తాత్కాలిక డ్రైవర్లు లేదా క్లీనర్లతో బస్సులు నడిపించడం పూర్తిగా నిషేధించాలని, అలాంటి ఘటనలు బయటపడితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. బస్సుల్లో తప్పనిసరిగా ఉండాల్సిన భద్రతా సదుపాయాలు

ప్రతి స్కూల్ బస్సులో ఫస్ట్ ఎయిడ్ బాక్స్, శానిటైజర్, అగ్నిమాపక పరికరాలు, ఎమర్జెన్సీ ఎగ్జిట్ డోర్, డ్రైవర్‌కు స్పష్టంగా కనిపించే అద్దాలు ఉండాలని పేర్కొన్నారు. అగ్ని ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు విద్యార్థులు సురక్షితంగా బయటపడేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని తెలిపారు.

అలాగే స్కూల్ బస్సులు తప్పనిసరిగా పసుపు రంగులో ఉండాలని, నాలుగు వైపులా పాఠశాల పేరు, ఫోన్ నంబర్ స్పష్టంగా కనిపించేలా రాయాలని సూచించారు. బస్సుల్లో విద్యార్థుల సామర్థ్యానికి



మించి ప్రయాణికులను ఎక్కించకుండా పర్యవేక్షించాలని కోరారు.

**అధికారులు, యాజమాన్యాలు బాధ్యతగా వ్యవహరించాలి**

పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థుల భద్రతను అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకుని రవాణా శాఖ, విద్యాశాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని బైరాపూర్ రవీందర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, పిల్లల ప్రాణాలతో ఎవరూ చెలగాటం ఆడకూడదని హెచ్చరించారు. "విద్యార్థుల భద్రతకు మించినది ఏదీ లేదు. ప్రతి స్కూల్ బస్సు పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధించిన తర్వాతే రోడ్డుపైకి రావాలి. లేకపోతే అలాంటి బస్సులను వెంటనే సీజ్ చేయాలి" అని ఏఐఎస్‌బి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బైరాపూర్ రవీందర్ గౌడ్ స్పష్టం చేశారు.

# సిరికొండ మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న అతిథి ఉపాధ్యాయుల నియామకం కోసం దరఖాస్తుల ఆహ్వానం: ప్రిన్సిపల్ రాజేష్ రెడ్డి

**సిరికొండ (ప్రజా జ్యోతి ) జూన్ 13** పి.ఎం.శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల, సిరికొండ ?అతిథి ఉపాధ్యాయుల నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానించడమైనది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారు

?పి.ఎం.శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ఓ జూనియర్ కళాశాల, సిరికొండ నందు ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది.

?బోధించాల్సిన సబ్జెక్టులు: బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ.

?తరగతులు: 9వ, 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్ (ప్రథమ ఓ ద్వితీయ సంవత్సరం).

?విద్యార్హతలు: సంబంధిత సబ్జెక్టుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీతో పాటు, సంబంధిత సబ్జెక్టు మెథడాలజీతో బి.ఎడ్ ఉత్తీర్ణులై ఉండాలి.

?వేతనం: ప్రతి గంటకు ?182/- చొప్పున, నెలకు గరిష్ఠంగా ?18,200/- వరకు (పనిదినాలను బట్టి) గౌరవ వేతనం చెల్లించబడుతుంది.

**?దరఖాస్తు విధానం:**

ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను సిరికొండలోని మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయుల




కార్యాలయంలో 17/06/2026 లోపు, పనిదినాల్లో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు సమర్పించవలెను.

?డెమో వివరాలు:

దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 18/06/2026 న ఉదయం 10 గంటలకు పాఠశాల ప్రాంగణంలో డెమో నిర్వహించబడుతుంది.

?మరిన్ని వివరాలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులను (9490771237) సంప్రదించగలరు.

# కాంగ్రెస్ పార్టీ మండల నూతన కార్యవర్గం ఏర్పాటు



**నాగిరెడ్డిపేట్,జూన్13( ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గంను స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకు శనివారం ప్రకటించినట్లు మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్ తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా శ్రీనివాస్ రెడ్డి, దివిటి కిష్టయ్య, ఉపాధ్యక్షులుగా తాడేపల్లి దత్తు, ధనుంజయ్, సుభాన్ రెడ్డి,లక్ష్మాగౌడ్, కిష్టయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీరాంగౌడ్,ఏముల కిరణ్, కార్యదర్శులుగా వసంత్ రెడ్డి,నాయికోటి చంద్రం, జీవరత్నం,బన్సీ,మంగలి బాబు, కోశాధికారిగా సుభాష్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జి కుమ్మరి సిద్ధిరాములు, యూత్ ప్రెసిడెంట్ మేకల ప్రశాంత్, ఎస్సీసెల్ అధ్యక్షుడిగా ప్రభాకర్, బీసీ సెల్ అధ్యక్షుడిగా సాయ గౌడ్, ఎస్టి సెల్ అధ్యక్షుడిగా కొర్ర వసురం, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ ఖుతుభోద్దీన్, మహిళా అధ్యక్షురాలిగా మేకల మాధవి ఎన్నికైనట్లు తెలిపారు.అలాగే కార్యవర్గ సభ్యులుగా మేకల కిష్టయ్య, బాలాగౌడ్, సంగయ్య, లోకేష్, షరీఫ్, లింబ్య, గోపాల్ గౌడ్, సురేందర్, దేవయ్య,హైమద్ లు ఎన్నికయ్యారు. క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా సంజీవులు, ఫరూక్ సాబ్, గడ్డం బాల్ రెడ్డి, బోధనం సుధాకర్, శివకుమార్ లు ఎన్నికైనట్లు శ్రీధర్ గౌడ్ తెలిపారు.నూతనంగా ఎన్నికైన సభ్యులు పార్టీ కోసం నిరంతరంగా కష్టపడి బలోపేతానికి కృషి చేయాలని,ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.

# జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**నాగిరెడ్డిపేట్, జూన్13(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట మండలంలోని మెల్లకుంట తాండాలో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శనివారం కాంట వేసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో రైతులు మండలంలో అధికంగా జొన్న పంటను సాగు చేసి, పండించగా జొన్నలను కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని, ప్రభుత్వం జొన్న పంటకు రూ. 3699 మద్దతు దరగా నిర్ణయించిందని, జొన్నలను సాగు చేసిన రైతులు కొనుగోలు కేంద్రాలకు తెచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కొనుగోలు కేంద్రం ద్వారా స్థానిక రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి, గ్రామా సర్పంచ్ బాల్య నాయక్,సొసైటీ సభ్యులు బాబురావు, విజయ్, రవీందర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మూత్రశాలల నిర్మాణం



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల, జూన్13:** ఏర్గట్ల మండల కేంద్రంలోని జిల్లాప్రజాపరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మూత్రశాలల స్లాబ్ నిర్మాణానికి గ్రామ సర్పంచ్ ఉపేందర్ రెడ్డి పనులను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చాలా రోజులుగా మూత్రశాలలు లేక పిల్లలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎన్ఆర్జిఎస్ నిధులనుండి 16 లక్షల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇట్టి పనులను సకాలంలో కేటాయించి మూత్ర శాలలు పిల్లలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఆనంద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పేకాటరాయుళ్ల అరెస్టు నగదు స్వాధీనం

**ప్రజా జ్యోతి నందిపేట్.** నందిపేటలోని ఓ ఇంట్లో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై పోలీసులు ఆకస్మిక దాడి చేశారు. నమ్మదగిన సమాచారంతో ఎస్సై ఖ. వినయ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడుల్లో 9 మంది పేకాట రాయుళ్లను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ. 28,140 నగదు, 7 మొబైల్ ఫోన్లు, 2 బైక్‌లను పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు.

# బీర్కూర్‌లో దొంగల బీభత్సం

**రూ.1.20 లక్షల నగదు, 3 తులాల బంగారం, 13 తులాల వెండి ఆభరణాల చోరీ**

**బీర్కూర్, జూన్ 13 (ప్రజాజ్యోతి):** బీర్కూర్ మండల కేంద్రంలో దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసి ఉన్న ఓ ఇంటిని లక్ష్యంగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. ఇంటి యజమాని ఇంటికి తిరిగి వచ్చి చూడగా చోరీ జరిగిన విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు దొంగలు ఇంట్లోకి ప్రవేశించి సుమారు మూడు తులాల బంగారం, 13 తులాల వెండి ఆభరణాలతో పాటు నగదు రూ.1.20 లక్షలు ఉంటుందని బాధితుడు పేర్కొన్నాడు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేశారు. చోరీకి పాల్పడిన వ్యక్తులను గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. మండల కేంద్రంలో జరిగిన ఈ ఘటన స్థానికుల్లో ఆందోళన కలిగించింది.

# అక్రమ ఇసుక రవాణాపై రాజంపేట పోలీసుల కొరడా

**కాలువల నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలింపు**

**ట్రాక్టర్ స్వాధీనం.. డ్రైవర్‌పై కేసు నమోదు**

**ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారిపై కఠిన చర్యలు తప్పవు**

**అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రజల సహకారం అవసరం : పోలీసులు**



**కామారెడ్డి రూరల్, జూన్ 12 (ప్రజాజ్యోతి ):** ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న వారిపై రాజంపేట పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. పర్యావరణానికి, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్న పోలీసులు తాజాగా రాజంపేట గ్రామ పరిసర ప్రాంతాల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేశారు. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, రాజంపేట గ్రామానికి చెందిన పిట్ల నర్సింలు అనే వ్యక్తి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా గ్రామ చుట్టుపక్కల ఉన్న కాలువల నుంచి ఇసుకను సేకరించి ట్రాక్టర్ ద్వారా తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందింది. ఈ సమాచారాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న రాజంపేట పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. తనిఖీల సమయంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించిన పోలీసులు వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన వ్యక్తిపై చట్టపరమైన కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తవ్వడం, నిల్వ చేయడం, రవాణా చేయడం పూర్తిగా చట్టవిరుద్ధమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. అక్రమ ఇసుక తవ్వకాల వల్ల కాలువలు, వాగులు, చెరువుల సహజ స్వరూపం దెబ్బతినడంతో పాటు భూగర్భ జలాలపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రభుత్వానికి భారీగా ఆదాయ నష్టం వాటిల్లడమే కాకుండా పర్యావరణ సమతుల్యత కూడా దెబ్బతింటుందని అధికారులు పేర్కొంటున్నారు. అందుకే ప్రభుత్వం ఇసుక తవ్వకం, రవాణాపై ప్రత్యేక నిబంధనలు అమలు చేస్తోందని తెలిపారు. అక్రమ ఇసుక మాఫియాపై ప్రత్యేక నిఘా

ఇటీవలి కాలంలో పలు ప్రాంతాల్లో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా జరుగుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో పోలీసులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు సమాచారం. రాత్రి వేళల్లోనూ, తెల్లవారుజామున కూడా తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ రవాణాను అడ్డుకుంటున్నారు.

అనుమతులు లేకుండా ఇసుకను తరలించే వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు వాహన యజమానులు, డ్రైవర్లు, నిర్వాహకులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

ప్రజల పాత్ర కీలకం

అక్రమ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టేందుకు ప్రజల సహకారం అవసరమని రాజంపేట పోలీసులు విజ్ఞప్తి చేశారు. గ్రామాలు, కాలువలు, వాగులు, చెరువుల పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పదంగా ఇసుక తవ్వకాలు లేదా రవాణా జరుగుతున్నట్లు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని, అక్రమ కార్యకలాపాలను అరికట్టడంలో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు.

కఠిన చర్యలు కొనసాగుతాయి

అక్రమ ఇసుక రవాణా, తవ్వకాలపై జిల్లాలో ప్రత్యేక దృష్టి సారించినట్లు పోలీసులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా తనిఖీలు మరింత ముమ్మరం చేసి అక్రమ ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపనున్నట్లు హెచ్చరించారు. "ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తవ్వడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరం. అలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. ప్రజలు అప్రమత్తంగా ఉండి సమాచారం అందించాలి" అని రాజంపేట పోలీసులు తెలిపారు.

# చిన్నారిపై దారుణ ఘటనను ఖండిస్తున్నాం

**నిందితుడికి చట్టప్రకారం అత్యంత కఠిన శిక్ష విధించాలి**

**బాధిత కుటుంబానికి సంపూర్ణ న్యాయం చేయాలి**

**చిన్నారుల భద్రత విషయంలో ప్రభుత్వం, పోలీసు శాఖ రాజీ పడకూడదు**

**చిన్నారికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం :**

**రాజంపేట రజక సంఘం అధ్యక్షుడు బద్రి స్వామి**



**కామారెడ్డి రూరల్, జూన్ 13 (ప్రజాజ్యోతి** ఖమ్మం జిల్లాలో ఓ 12 ఏళ్ల బాలికపై జరిగిన దారుణ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని, ఈ కేసులో నిందితుడిపై చట్టప్రకారం అత్యంత కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని రాజంపేట రజక సంఘం అధ్యక్షుడు బద్రి స్వామి డిమాండ్ చేశారు. చిన్నారులపై జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలు సభ్య సమాజానికి మచ్చగా నిలుస్తున్నాయని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించడం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలకు అడ్డుకట్ట వేయవచ్చని ఆయన పేర్కొన్నారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ బద్రి స్వామి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి సెలవుల సందర్భంగా బంధువుల ఇంటికి వచ్చిన అమాయక బాలికపై జరిగిన ఈ ఘటన అత్యంత బాధాకరమని అన్నారు. చిన్నారుల భద్రతకు భంగం కలిగించే ఇటువంటి నేరాలు సమాజంలో భయాందోళనలను పెంచుతున్నాయని పేర్కొన్నారు. బాలికపై జరిగిన దాడి అనంతరం ఆమెకు హాని కలిగించే ప్రయత్నం జరిగిందనే ఆరోపణలు మరింత కలవరపెడుతున్నాయని అన్నారు. నిందితుడిపై వేగవంతమైన విచారణ జరపాలి

ఈ కేసులో పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టి అన్ని ఆధారాలను సేకరించి నిందితుడిపై బలమైన కేసు నమోదు చేయాలని బద్రి స్వామి కోరారు. విచారణను వేగవంతంగా పూర్తి చేసి ప్రత్యేక కోర్టు ద్వారా త్వరితగతిన న్యాయ ప్రక్రియ పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం ఆలస్యం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు. చిన్నారులపై నేరాలకు పాల్పడే వ్యక్తుల విషయంలో ఎలాంటి సానుభూతి లేదా రాజకీయ, సామాజిక ఒత్తిళ్లకు తావివ్వకుండా చట్టం తన పని తాను చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. నిందితుడికి కఠిన శిక్ష పడేలా ప్రభుత్వం ప్రత్యేక న్యాయ సహాయం అందించాలని కోరారు. బాధిత కుటుంబానికి అండగా నిలవాలి

ఘటనతో తీవ్ర మానసిక వేదనకు గురైన బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందించాలని బద్రి స్వామి కోరారు. కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం, న్యాయ సహాయం, మానసిక ధైర్యం కల్పించే చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నారుల రక్షణ కోసం పనిచేసే విభాగాలు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు.

చిన్నారుల భద్రతపై ప్రత్యేక చర్యలు అవసరం

ప్రస్తుతం సమాజంలో చిన్నారులపై జరుగుతున్న నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం, పోలీసు శాఖ, విద్యాశాఖ, తల్లిదండ్రులు కలిసి సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు, కాలనీలు, గ్రామాల్లో చిన్నారుల భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులపై ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

సమాజం స్పందించాలి

ఇలాంటి ఘటనలను రాజకీయాలకు, కులాలకు, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఖండించాలని బద్రి స్వామి పిలుపునిచ్చారు. చిన్నారులపై జరిగే నేరాల విషయంలో సమాజం మౌనంగా ఉండకూడదని, ప్రతి ఒక్కరూ బాధ్యతతో స్పందించాలని అన్నారు. చిన్నారుల రక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు.

న్యాయం జరిగే వరకు పోరాటం

బాధిత బాలికకు పూర్తి న్యాయం జరిగే వరకు తమ సంఘం తరఫున పోరాటం కొనసాగిస్తామని బద్రి స్వామి స్పష్టం చేశారు. నిందితుడిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలవాలని మరోసారి డిమాండ్ చేశారు.

"చిన్నారులపై నేరాలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించినప్పుడే సమాజంలో భయం ఏర్పడి ఇలాంటి ఘటనలు తగ్గుతాయి. బాధిత బాలికకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు" అని రాజంపేట రజక సంఘం అధ్యక్షుడు బద్రి స్వామి పేర్కొన్నారు.

# జర్నలిజం సేవలకు గౌరవ డాక్టరేట్

**డాక్టర్ చేట్టబోయిన స్వామి ముదిరాజ్‌కు న్యూఢిల్లీలో అరుదైన గౌరవం**

**కామారెడ్డి జిల్లా ప్రతిష్టను జాతీయ స్థాయిలో చాటిన కొండాపూర్ జర్నలిస్టు**

**జాతీయ పురస్కారంతో పాటు గౌరవ డాక్టరేట్ ప్రదానం**

**కామారెడ్డి రూరల్ జూన్ 13 (ప్రజాజ్యోతి):** జర్నలిజం రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ, సామాజిక చైతన్యానికి కృషి చేస్తున్న కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్టు, సామాజిక సేవకుడు డాక్టర్ చేట్టబోయిన స్వామి ముదిరాజ్‌కు గౌరవ డాక్టరేట్ లభించడం జిల్లాకు గర్వకారణంగా నిలిచింది. జర్నలిజం రంగంలో ఆయన అందించిన సేవలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లో చేసిన కృషిని గుర్తిస్తూ న్యూఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కార్యక్రమంలో ఈ అరుదైన గౌరవాన్ని ప్రదానం చేశారు. దేశ రాజధాని సమీపంలోని ఫరీదాబాద్‌లో మ్యాజిక్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, విద్యావేత్తలు, సామాజిక సేవకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చేట్టబోయిన స్వామి ముదిరాజ్‌కు జాతీయ పురస్కారంతో పాటు గౌరవ డాక్టరేట్‌ను ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం జర్నలిజం రంగంలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో డాక్టర్ స్వామి ముదిరాజ్ ప్రత్యేక గుర్తింపు పొందారు. గ్రామీణ ప్రాంతాల సమస్యలు, ప్రజల ఇబ్బందులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, సామాజిక అంశాలపై నిరంతరం వార్తలు ప్రచురిస్తూ ప్రజలకు మరియు అధికార యంత్రాంగానికి మధ్య వారధిగా నిలుస్తున్నారు. ప్రజల గొంతుకగా వ్యవహరిస్తూ అనేక సమస్యల పరిష్కారానికి తన కలాన్ని ఆయుధంగా ఉపయోగించారని పలువురు అభిప్రాయపడుతున్నారు. గతంలో పలు ప్రముఖ దినపత్రికల్లో విలేకరిగా సేవలందించిన ఆయన ప్రస్తుతం స్వంత పత్రికను నిర్వహిస్తూ ప్రజలకు ఉపయోగపడే వార్తలను అందిస్తున్నారు. నిజాయితీ, నిబద్ధత, సామాజిక బాధ్యతతో జర్నలిజాన్ని కొనసాగిస్తూ యువ జర్నలిస్టులకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

సామాజిక సేవలోనూ విశేష కృషి జర్నలిజంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ డాక్టర్ స్వామి ముదిరాజ్ చురుకుగా పాల్గొంటున్నారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా యువజన అధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ యువత అభివృద్ధి, విద్యా ప్రోత్సాహం, సామాజిక సంక్షేమం, నిరుపేదలకు సహాయ సహకారాలు అందించడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నారు. విద్యార్థులకు ప్రోత్సాహక కార్యక్రమాలు, సామాజిక చైతన్య సదస్సులు, పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం, యువతకు మార్గదర్శక కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన చేపట్టిన సేవా కార్యక్రమాలు అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు పేర్కొన్నారు. జిల్లాకు దక్కిన గౌరవం డాక్టర్ చేట్టబోయిన స్వామి ముదిరాజ్‌కు గౌరవ




డాక్టరేట్ లభించడం వ్యక్తిగత విజయమే కాకుండా కామారెడ్డి జిల్లా, రాజంపేట మండలం మరియు కొండాపూర్ గ్రామానికి దక్కిన గౌరవంగా పలువురు అభివర్ణించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన వ్యక్తి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు మిత్రులు, సామాజిక కార్యకర్తలు, బీసీ సంఘ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు, కొండాపూర్ గ్రామస్తులు డాక్టర్ స్వామి ముదిరాజ్‌ను ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జర్నలిజం, సామాజిక సేవా రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. స్ఫూర్తిదాయక వ్యక్తిత్వానికి జాతీయ గుర్తింపు సమాజ సేవను ధ్యేయంగా, జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకుని ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న డాక్టర్ చేట్టబోయిన స్వామి ముదిరాజ్‌కు లభించిన ఈ గౌరవ డాక్టరేట్ ఆయన సేవలకు జాతీయ స్థాయిలో లభించిన గుర్తింపుగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. ఈ పురస్కారం భవిష్యత్తులో మరింత సేవాభావంతో ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలుస్తుందని అభినందనలు తెలిపారు.

## ప్రజల భద్రతే లక్ష్యంగా.. ఫైర్ సేఫ్టీ అవగాహన సదస్సు




**ప్రజా జ్యోతి నందిపేట్.** ?ప్రజల భద్రత (సేఫ్టీ) లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్న పోలీసు మరియు అగ్నిమాపక (ఫైర్) శాఖ సిబ్బంది సంయుక్తంగా ప్రయాణికులకు అగ్నిమాపక భద్రతపై (ఫైర్ సేఫ్టీ) అవగాహన కల్పించేందుకు శనివారం నందిపేట బస్టాండ్ ఆవరణలో కార్యక్రమం నిర్వహించారు. ?ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ఇంట్లో గ్యాస్ సిలిండర్లను సురక్షితంగా వాడే విధానం, గ్యాస్ లీకైనప్పుడు తీసుకోవాల్సిన తక్షణ జాగ్రత్తలు మరియు అనుకోకుండా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ఏ విధంగా వ్యవహరించి ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించాలో ప్రజలకు వివరించారు. మహిళలు, ప్రయాణికులు పాల్గొని భద్రతా చర్యల గురించి తెలుసుకున్నారు.

## చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి



**రుద్రూర్,జూన్ 13 (ప్రజా జ్యోతి):** చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మృతి చెందిన ఘటన రుద్రూర్ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిన సట్టి సాయులు (50) శనివారం చేపల వేట కోసం సమీపంలోని రుద్రూర్ చెరువుకు వెళ్లాడు.సాయంత్రం వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది గ్రామస్తుల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టారు.చెరువులో జాలర్లు గాలిస్తుండగా చేపలు పట్టే వలలో చిక్కుకొని సాయులు మృతదేహం లభ్యమైంది.మృతుడి భార్య సావిత్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతుడికి భార్య,ఒక కుమారుడు,ఒక కుమార్తె ఉన్నారు.

## డంపింగ్ యార్డ్ ఉన్న ఫలితం సున్నా



**సిరికొండ( ప్రజా జ్యోతి)జూన్ 13** సిరికొండ మండల కేంద్రంలోని ఉమ్మడి న్యావనంది, రావుట్ల మధ్యలో వాగు ప్రవహిస్తుంది అందులో రావుట్ల గ్రామస్తులు అందరూ ఫంక్షన్ చేసిన తర్వాత తిన్న వ్యర్థ పదార్థాలను, ఇస్తారు రాను చనిపోయిన, జంతువుల కళేబారాలను అదే వాగులో పడి వేయడంతో ఈ వాగు ద్వారా న్యావనంది గ్రామ చెరువులోకి నీరు చేరుతుంది అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది కనుక మండలంలోని అధికారులు, ముఖ్యంగా వైద్యాధికారులు, పంచాయతీ అధికారులు, స్పందించి వ్యర్థ పదార్థాలలో వాగులో పడేయకుండా చూడాలని న్యావానంది గ్రామస్తులు కోరుతున్నారు

# అత్యవసర వేళ రక్తదానం చేసి ప్రాణం కాపాడిన సుమన్ చారి

**ఓ నిండు ప్రాణానికి ప్రాణదాతగా నిలిచిన రాజంపేట యువకుడు**

**రక్తదానమే మహాదానం అంటూ యువతకు పిలుపు**

**కామారెడ్డి రూరల్ 13 , ప్రజాజ్యోతి:** మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని మరోసారి నిరూపించిన ఘటన కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. అత్యవసర సమయంలో రక్తం కోసం ఆందోళన చెందుతున్న ఓ కుటుంబానికి అండగా నిలిచి, తన రక్తాన్ని దానం చేసి ఓ నిండు ప్రాణాన్ని కాపాడేందుకు సహకరించిన కుంబాజి సుమన్ చారి సేవా భావానికి ప్రతి ఒక్కరూ అభినందనలు తెలుపుతున్నారు. తన వ్యక్తిగత పనులను పక్కనపెట్టి, ఒక మనిషి ప్రాణం కాపాడటమే ముఖ్యమని భావించి వెంటనే స్పందించిన ఆయన మానవత్వానికి నిదర్శనంగా నిలిచారు.
వివరాల్లోకి వెళితే, చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తీవ్ర అనారోగ్యంతో కామారెడ్డిలోని మోక్ష హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. వైద్యులు అత్యవసరంగా రక్తం అవసరమని సూచించడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. బంధువులు, స్నేహితుల వద్ద ప్రయత్నించినప్పటికీ తక్షణం రక్తం అందుబాటులో లేకపోవడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ఇదే సమయంలో విషయం తెలుసుకున్న రాజంపేటకు చెందిన కుంబాజి సుమన్ చారి ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఆసుపత్రికి చేరుకుని అవసరమైన రక్తాన్ని దానం చేశారు.
సుమన్ చారి సమయానికి రక్తదానం చేయడంతో వైద్యులు చికిత్సను వేగవంతం చేయగలిగారు. దీంతో రోగి పరిస్థితి మెరుగుపడటానికి దోహదపడింది. అత్యంత క్లిష్ట సమయంలో అండగా నిలిచిన సుమన్ చారి సేవను రోగి కుటుంబ సభ్యులు జీవితాంతం మరచిపోలేమని భావోద్వేగంతో తెలిపారు. ఆయన చేసిన సహాయానికి కుటుంబ సభ్యులు, బంధువులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ సందర్భంగా సుమన్ చారి మాట్లాడుతూ, రక్తదానం అనేది కేవలం ఒక దానం మాత్రమే కాదని, అది ప్రాణదానం అని అన్నారు. ప్రతి రోజు అనేక మంది ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవాలు, క్యాన్సర్ వంటి వ్యాధుల చికిత్సల కోసం రక్తంపై ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. అలాంటి సమయంలో స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు రావడం వల్ల ఎన్నో కుటుంబాల్లో ఆశలు నిలుస్తాయని తెలిపారు.
దేశంలో రక్త కొరత సమస్య ఇంకా కొనసాగుతూనే ఉందని, దీనిని అధిగమించాలంటే యువత పెద్ద ఎత్తున రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ నిర్దిష్ట వ్యవధిలో రక్తదానం చేయవచ్చని, దీనివల్ల ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తవని వైద్యులు కూడా స్పష్టం చేస్తున్నారని అన్నారు. రక్తదానం చేయడం ద్వారా ఒకరికి జీవితం అందించగల అవకాశం లభిస్తుందని చెప్పారు.
సమాజంలో సేవా భావం పెంపొందాలని, మన చుట్టూ ఉన్న అవసరమైన వారికి సహాయం చేయాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలని సుమన్ చారి ఆకాంక్షించారు. “మనకు సాధ్యమైన చిన్న సహాయం కూడా మరొకరి జీవితంలో ఎంతో పెద్ద మార్పు తీసుకురాగలదు” అని ఆయన పేర్కొన్నారు.
స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు సుమన్ చారి సేవా తత్వాన్ని కొనియాడారు. అత్యవసర సమయంలో స్పందించి రక్తదానం చేయడం ద్వారా ఆయన యువతకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. నేటి



సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత పెరగాల్సిన అవసరం ఉందని, ప్రతి యువకుడు కనీసం ఏడాదికి ఒకసారి అయినా రక్తదానం చేయాలని సూచించారు.
ఓ నిండు ప్రాణాన్ని కాపాడేందుకు చేసిన ఈ మహోన్నత సేవతో కుంబాజి సుమన్ చారి పేరు స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. ఆయన చూపిన సేవా స్ఫూర్తి మరెందరో యువతకు ప్రేరణగా నిలిచి, రక్తదాన ఉద్యమానికి కొత్త ఉత్సాహాన్ని అందించాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. “రక్తదానం మహాదానం -- ప్రాణదానం” అనే సందేశాన్ని సుమన్ చారి తన కార్యాచరణ ద్వారా సమాజానికి చాటిచెప్పారు.

# విద్యార్థి సంఘం నాయకుడు నాగరాజు పై కేసు నమోదు చేసిన బోధన్ పోలీసులు...

**ప్రజా జ్యోతి బోధన్ జూన్ 13..** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో విద్యార్థి సంఘశీ నాయకుడు నాగరాజ్ విద్యాసంస్థను బెదిరిస్తూ, డబ్బులు డిమాండ్ చేయడంతో పాటు యాజమాన్యంపై దుష్ప్ర చారానికి పాల్పడుతున్న విద్యార్థి సంఘం నాయకుడు నాగరాజు పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వెంకటనారాయణ తెలిపారు. ఫిర్యాదుదారు తెలిపిన వివరాల ప్రకారం.. బోధన్ లోని చైతన్య వోకేషనల్ కాలేజీని సజావుగా నడుపుకోవాలంటే తనకు డబ్బులు చెల్లించాలంటూ నాగరాజు గత ఆరు నెలలుగా యాజమాన్యాన్ని తీవ్రంగా వేధిస్తున్నాడు. యాజమాన్యం లంచం ఇచ్చేందుకు నిరాకరించడంతో నాగరాజు కక్ష పెంచుకుని, కాలేజీ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా సోషల్ మీడియా వేదికల్లో తప్పుడు సందేశాలను ప్రచారం చేస్తున్నాడు. ఇవ్వకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరిస్తూ యాజమాన్యాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై స్పందించిన పట్టణ సీఐ విద్యార్థి సంఘాల పేరుతో విద్యాసంస్థలను బెదిరించి వసూళ్లకు పాల్పడే చర్యలను పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించారు. ఇలాంటి బెదిరింపులు, వసూళ్లకు గురయ్యే విద్యాసం స్థలు తక్షణమే పోలీసులను ఆశ్రయించాలని సూచించారు.

# ఆర్టీసీ విలీనానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉంది: రీజినల్ మేనేజర్



**నిజామాబాద్ అర్బన్ (ప్రజా జ్యోతి )జూన్ 13** టీజీఎస్ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియపై నిజామాబాద్ రీజినల్ మేనేజర్ ఎస్విజికే మూర్తి స్పష్టతనిచ్చారు శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆర్టీసీ విలీనానికి రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని పేర్కొన్నారు కాగా కార్మికుల భవిష్యత్తుకు భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఉద్యోగులంతా అంకితభావంతో విధులు నిర్వహిస్తూ ఆర్టీసీ అభివృద్ధికి సహకరించాలని రీజినల్ మేనేజర్ కోరారు

# మాక్ అసెంబ్లీలో బాల ఎమ్మెల్యేగా రాణించిన రాజంపేట విద్యార్థిని రేఖ

**దివ్యాంగుల సంక్షేమంపై గళమెత్తిన యువ నేత**

**ప్రతిభకు ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి ప్రశంసలు**

**కామారెడ్డి రూరల్ జూన్ 13 ప్రజాజ్యోతి** : ప్రజా సమస్యలపై అవగాహన పెంపొందించడంతో పాటు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను వెలికితీసే లక్ష్యంతో నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా రాజంపేట మండలానికి చెందిన విద్యార్థిని సుతారి రేఖ బాల ఎమ్మెల్యేగా పాల్గొని తన ప్రతిభను చాటుకున్నారు. సభలో దివ్యాంగుల సమస్యలను ప్రస్తావిస్తూ వారి సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరిన ఆమె ప్రసంగం అందరి ప్రశంసలు అందుకుంది. హైదరాబాద్‌లోని చారిత్రాత్మక జూబ్లీహాల్ ప్రాంగణంలో ఉన్న పూర్వ శాసన మండలి భవనంలో నిర్వహించిన ఈ మాక్ అసెంబ్లీ కార్యక్రమం అసలు శాసనసభ సమావేశాలను తలపించేలా జరిగింది. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి ఎంపికైన విద్యార్థులు ప్రజాప్రతినిధుల పాత్రల్లో పాల్గొని వివిధ సామాజిక అంశాలపై చర్చించారు. ఇందులో రాజంపేట మండలం నుంచి ఎంపికైన కిశోర బాలికలు ఎమ్మెల్యేలు, మంత్రులు, ప్రతిపక్ష సభ్యులుగా వ్యవహరిస్తూ ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.
ఆరోగ్యం, విద్య, ఆదివాసీ సంక్షేమం, యువత భవిష్యత్, సోషల్ మీడియా ప్రభావం, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత వంటి అనేక అంశాలపై విద్యార్థినులు తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాల ఎమ్మెల్యేగా వ్యవహరించిన సుతారి రేఖ తన ప్రసంగంలో దివ్యాంగుల సమస్యలను ప్రధానంగా ప్రస్తావించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాజంపేట మండల కేంద్రానికి చెందిన సుతారి లక్ష్మి, నర్సింలు దంపతుల కుమార్తె అయిన రేఖ ప్రస్తుతం ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్నారు. చిన్న వయస్సులోనే సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు సూచనలు చేయడం ఆమె సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబిస్తోంది. సభలో మాట్లాడిన రేఖ దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు గ్రామ స్థాయి నుంచి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. గృహ నిర్మాణ పథకాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పంపిణీలో దివ్యాంగులకు ప్రత్యేక కోటా కల్పించాలని, వారికి ఉపాధి అవకాశాలు పెంచే విధంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని ఆమె ప్రతిపాదించారు. దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రేఖ ప్రసంగం సభలోని అతిథులు, నిర్వాహకులు, ఇతర విద్యార్థులను ఆకట్టుకుంది. సమాజంలోని వెనుకబడిన వర్గాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సూచనలు చేయడం ఆమె సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తోందని పలువురు అభిప్రాయపడ్డారు.
మాక్ అసెంబ్లీలో ప్రతిభ కనబరిచిన రేఖను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. భవిష్యత్‌లో ఉన్నత విద్యను అభ్యసించి సమాజానికి సేవ చేసే నాయకత్వ లక్షణాలు రేఖలో స్పష్టంగా కనిపిస్తున్నాయని కొనియాడారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వాటి పరిష్కారానికి కృషి చేసే యువతే దేశ



భవిష్యత్తుకు బలమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యతో పాటు సామాజిక బాధ్యతను కూడా అలవర్చుకుంటున్న రేఖలాంటి విద్యార్థులు మరెందరికో ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. రాజంపేట మండలానికి చెందిన ఓ సాధారణ కుటుంబంలో జన్మించిన రేఖ రాష్ట్ర స్థాయి వేదికపై బాల ఎమ్మెల్యేగా పాల్గొని తన ప్రతిభను చాటుకోవడం స్థానిక ప్రజల్లో ఆనందాన్ని నింపింది. ఆమె సాధించిన ఈ ఘనత మండలానికి గర్వకారణమని గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై చర్చిస్తూ, సమాజ సంక్షేమం కోసం ఆలోచనలు వ్యక్తం చేస్తున్న సుతారి రేఖ భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పలువురు ఆకాంక్షించారు. మాక్ అసెంబ్లీలో ఆమె ప్రదర్శించిన ప్రతిభ, సామాజిక స్పృహ, నాయకత్వ లక్షణాలు యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచాయి.

# నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు: కలెక్టర్ ఇలా త్రిపాఠి




**నిజామాబాద్ అర్బన్ ( ప్రజా జ్యోతి )13** నిజామాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు, గురుకుల పాఠశాల ల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా చూడాలని విద్యార్థులకు నీటి వసతి టాయిలెట్ వసతులు సరిగా ఉన్నాయో లేవో చూడాలని సరిగా లేని చోట రిపేరు చేసి అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న నేపథ్యంలో శనివారం కలెక్టరేట్లో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో వసతి గృహాల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు

# అగ్ని ప్రమాదాల నివారణపై పోలీసుల అవగాహన కార్యక్రమం

**రుద్రూర్, జూన్ 13(ప్రజాజ్యోతి):** అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం రుద్రూర్ మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో “అరైవ్ ఎ లైవ్” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐ రేణుకాదేవి పాల్గొని ఫైర్ సేఫ్టీకి సంబంధించిన పలు జాగ్రత్తలు, సూచనలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గృహాల్లో వంట గ్యాస్ వినియోగ సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు చెలరేగిన పరిస్థితుల్లో భయాందోళనలకు గురికాకుండా వెంటనే రెగ్యులేటర్‌ను ఆఫ్ చేయాలని, సాధ్యమైనంత వరకు తడి గుడ్డతో సిలిండర్‌ను కప్పి మంటలను అదుపులోకి తీసుకురావాలని తెలిపారు. మంటలు అధికంగా ఉన్నట్లయితే వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించాలని సూచించారు. అగ్ని ప్రమాదం సంభవించిన ప్రాంతానికి ప్రజలు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ పరికరాలను సురక్షితంగా వినియోగించడం ద్వారా కూడా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొన్నారు. ప్రమాద సమయంలో అప్రమత్తంగా వ్యవహరించడం వల్ల ప్రాణనష్టం, ఆస్తి నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. ప్రజల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన పెంపొందించడం, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన




చర్యలను తెలియజేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ అమీర్, హోంగార్డు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 13. (ప్రజాజ్యోతి)** పోలీస్ అంటేనే ధైర్యం. ఏ ఆపదొచ్చిన మొదటగా గుర్తుచేది పోలీసులే. ఆ పోలీసులకు మానవత్వం తోడైతే.. ఏ పేదవాడికి కన్నీరు ఉండవు అని చెప్పేందుకు జుక్కల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే శ్రీనివాస్ నాయక్ నిదర్శనం. మాచారెడ్డి మండలంఎల్లంపేట పక్క గ్రామం పందిమడుగు తాండకు చెందిన భూక్యా శ్రీను మరణించారు. నిరుపేద కుటుంబం కావడంతో అంత్యక్రియలు నిర్వహించిన పరిస్థితి నెలకొంది. విషయం తెలుసుకున్న ఎల్లంపేట గ్రామానికి చెందిన కానిస్టేబుల్ శ్రీను నాయక్ అంత్యక్రియలకు రూ. 5వేల ఆర్థిక సాయం అందించి.. ఆ



కుటుంబానికి కొండంత మనోధైర్యాన్ని ఇచ్చారు. మృతి చెందిన శ్రీను భార్య జున్ను, ఇద్దరు కుమారులైన మహేందర్, వీరేందర్ లకు నేనున్నా అంటూ భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం చేసిన కానిస్టేబుల్ శ్రీను నాయక్ ను నాయకులు అభినందించారు.

### జిల్లాలో 42 మంది బాల కార్మికులను పనిలో నుండి మరియు పోలీసు అధికారుల సహకారంతో

# బాల కార్మికులను రక్షించిన రూరల్ డెవలప్మెంట్ సొసైటీ




**వనపర్తి :** ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కలిసి నలభై రెండు మంది బాలలను బాల కార్మికత్వం నుండి రక్షించింది.ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా, ( రూరల్ డెవలప్మెంట్ సొసైటీ) జిల్లా పరిపాలన మరియు పోలీసు అధికారులతో సమన్వయం చేసుకొని నేడు నలభై రెండు మంది బాలలను బాల కార్మికత్వం నుండి రక్షించింది. బాల కార్మికత్వ నిర్మూలన కోసం జూన్ నెలను 'యాక్షన్ మంత్'గా పాటించాలని రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలు, సంస్థలకు ఇచ్చిన ఆదేశాల మేరకు బాల కార్మికత్వం అధికంగా ఉన్న ప్రాంతాల్లో సంయుక్త తనిఖీలు మరియు రక్షణ చర్యలు చేపట్టబడ్డాయి.ఈ సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించింది. ఈ కార్యక్రమాల్లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, చట్ట అమలు సంస్థల ప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ దేశంలోని అతిపెద్ద బాలల సంరక్షణ నెట్‌వర్క్ అయిన జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ లో భాగస్వామి సంస్థగా పనిచేస్తోంది. ఈ నెట్‌వర్క్‌లో 250కు పైగా భాగస్వామ్య సంస్థలు కలిసి దేశవ్యాప్తంగా బాలల రక్షణ వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నాయి. రక్షించబడిన పిల్లల వయస్సు ఎనిమిది నుండి పదిహేడు సంవత్సరాల మధ్య ఉంది. వీరు అనేక నెలలుగా వివిధ వాణిజ్య సంస్థల్లో పనిచేస్తున్నట్లు గుర్తించారు. ప్రాథమిక విచారణలో వీరిలో చాలామంది అధిక పని గంటలు, తక్కువ వేతనాలు మరియు వారి శారీరక, మానసిక ఆరోగ్యానికి హానికరమైన ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేయవలసి వచ్చినట్లు వెల్లడైంది.రక్షణ చర్యల అనంతరం బాధ్యులపై చట్టపరమైన చర్యలు ప్రారంభించబడ్డాయి. అలాగే రక్షించబడిన పిల్లలకు పునరావాసం కల్పించడం, చట్టం ప్రకారం అందుబాటులో ఉన్న పరిహారం మరియు ఇతర హక్కులు పొందేలా చర్యలు తీసుకుంటున్నారు.జూన్ నెలను బాల కార్మికత్వ వ్యతిరేక 'యాక్షన్ మంత్'గా పాటిస్తున్నారు. బాలల అక్రమ రవాణా చైల్డ్ ట్రాఫికింగ్ బాల కార్మికత్వానికి ప్రధాన కారణాల్లో ఒకటి కావడంతో, పరిపాలన, పోలీసులు మరియు గ్రామీణ స్థాయి సంస్థలు అక్రమ రవాణాదారులను మరియు వారి నెట్‌వర్క్‌ను గుర్తించేందుకు కఠిన నిఘా నిర్వహిస్తున్నాయి. ఈ కాలంలో జిల్లా పరిపాలన, పోలీసులు మరియు పౌర సమాజ సంస్థలు సమన్వయంతో రక్షణ చర్యలు చేపట్టి, బాల కార్మికత్వంలో నిమగ్నమైన అక్రమ రవాణా బాధిత పిల్లలను గుర్తించే పనిని కూడా కొనసాగిస్తాయి.ఈ సందర్భంగా రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ తామస్ మాట్లాడుతూబాల కార్మికత్వం నుండి రక్షించబడే ప్రతి చిన్నారి విద్య, భద్రత మరియు గౌరవంతో జీవించే తన హక్కును తిరిగి పొందినట్టే. బాల కార్మికత్వం పిల్లల బాల్యాన్ని, వారి ప్రాథమిక హక్కులను హరిస్తుంది. దీనిని అత్యంత అత్యవసరంగా ఎదుర్కోవాలి. ఏ పిల్లవాడి స్థానం పనిస్థలంలో కాదు ప్రతి పిల్లవాడి స్థానం పాఠశాలలోనే. బాల కార్మికత్వం మరియు బాలల అక్రమ రవాణా పరస్పర సంబంధం కలిగి ఉన్నందున, పిల్లలను రక్షించడం, అక్రమ రవాణాను అడ్డుకోవడం మరియు రక్షించబడిన ప్రతి చిన్నారికి అవసరమైన సంరక్షణ, పునరావాసం మరియు అవకాశాలు అందేలా మేము పరిపాలన మరియు చట్ట అమలు సంస్థలతో కలిసి నిరంతరం పనిచేస్తాము అని తెలిపారు.ఈ నెట్‌వర్క్ యొక్క ప్రధాన బలం పరస్పర అప్రమత్తత మరియు సహకారంలో ఉంది. దేశవ్యాప్తంగా జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వామ్య సంస్థలు బాలల అక్రమ రవాణా కేసులపై సమాచారాన్ని పంచుకుంటూ, ఒకరికొకరు కీలక సహాయ వ్యవస్థగా పనిచేస్తున్నాయి. ఈ నెట్‌వర్క్ యొక్క సమాచార మార్పిడి వ్యవస్థల ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పిల్లలను గుర్తించడం, అన్వేషించడం మరియు రక్షించడం సాధ్యమైంది.ఏప్రిల్ 2023 నుండి మార్చి 2026 వరకు ఈ నెట్‌వర్క్ 1,45,000 కంటే ఎక్కువ మంది పిల్లలను అక్రమ రవాణా నుండి రక్షించింది. వీరిలో చాలా మంది బాల కార్మికత్వంలోకి బలవంతంగా నెట్టబడిన చిన్నారులే.

# ఎస్ఐఆర్.. రాజకీయ పార్టీల సహకారం కోరిన సీఈఓ



**హైదరాబాద్ :** తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) 2026 కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల సహకారాన్ని కోరుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సి. సుదర్శన్ రెడ్డి శుక్రవారం సమావేశం నిర్వహించారు. అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా నమోదు చేయడమే కాకుండా, జాబితాలోని అవకతవకలను తొలగించి, అత్యంత పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందించడమే తమ లక్ష్యమని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.హైదరాబాద్‌లోని బీఆర్‌కేఆర్ భవన్‌లో జరిగిన ఈ సమావేశంలో, జూన్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న ఈ ప్రక్రియ విధివిధానాలను వివిధ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఇంటింటి సర్వే, ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ, జూలై 31న ముసాయిదా జాబితా ప్రచురణ, అభ్యంతరాల పరిష్కారం, తుది జాబితా విడుదల వంటి వివిధ దశల గురించి అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ బృహత్తర కార్యక్రమానికి రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పూర్తి మద్దతును ప్రకటించారు.కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) జూన్ 25 నుండి జూలై 24 వరకు ఇంటింటి సర్వేను నిర్వహిస్తారు. అనంతరం స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి జూలై 31న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటిస్తారు. అభ్యంతరాలు, విజ్ఞప్తుల స్వీకరణ ప్రక్రియ అనంతరం, పూర్తిస్థాయి పరిశీలన పూర్తి చేసి అక్టోబర్ 1న తుది జాబితాను విడుదల చేయనున్నట్లు సీఈఓ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు.గత రెండు దశాబ్దాలలో రాష్ట్రంలో ఇంతటి సమగ్ర స్థాయిలో ఓటర్ల జాబితా ప్రక్షాళన జరగడం ఇదే మొదటిసారి. నకిలీ ఓట్లు, మరణించిన వారి పేర్లు, చిరునామా మారిన వారిని జాబితా నుంచి తొలగించడంతో పాటు, అర్హులైన కొత్త ఓటర్లను చేర్చడమే ఈ ప్రత్యేక సవరణ ముఖ్య ఉద్దేశం. నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయి విచారణ జరపకుండా ఏ ఒక్కరి పేర్లను జాబితా నుంచి తొలగించబోమని, ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరుగుతుందని అధికారులు భరోసా ఇచ్చారు. పౌరుల సందేహాల నివృత్తికి రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు.

**తెలంగాణలో రాజకీయాలు చేసే స్వేచ్ఛ పవన్ కల్యాణ్‌కు ఉంది: రేవంత్ రెడ్డి**

జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజకీయ కార్యకలాపాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎవరైనా రాజకీయాలు చేయడానికి స్వేచ్ఛ ఉందని, పవన్ కల్యాణ్‌కు కూడా అదే వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల పవన్ కల్యాణ్ నిర్వహించాలనుకున్న బహిరంగ సభకు అనుమతి నిరాకరించిన అంశంపై స్పందించిన సీఎం... ఆ నిర్ణయం పూర్తిగా శాంతిభద్రతల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నదేనని వివరించారు. ఇందులో రాజకీయ కోణం ఏదీ లేదని స్పష్టం చేశారు.తెలంగాణ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి రాజకీయ పార్టీకి, ప్రతి నాయకుడికి సమాన అవకాశాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడంపై ఎలాంటి ఆంక్షలు లేవని, నిబంధనల ప్రకారం ఎవరైనా తమ రాజకీయ కార్యకలాపాలు కొనసాగించవచ్చని తెలిపారు.ఇదే సమయంలో జాతీయ రాజకీయాలపై కూడా ఆయన స్పందించారు. ముఖ్యంగా మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఎలాంటి తీవ్రమైన చట్టపరమైన అడ్డంకులు లేని పరిస్థితిలో నామినేషన్ తిరస్కరించడం ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షాల అవకాశాలను పరిమితం చేసేలా వ్యవహరించడం సరైంది కాదని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాత ధోరణి అత్యంత ముఖ్యమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవస్థలు పనిచేయాలని రేవంత్ రెడ్డి సూచించారు.

## మోదీ 12 ఏళ్ల పాలనా స్ఫూర్తితో చీపురు పట్టి ఊడ్చి పైపుతో నీళ్లు చల్లి క్లాస్ రూంను అద్దంలా మార్చిన

**రాజన్న సిరిసిల్ల :** కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సిరిసిల్ల కుసుమ రామయ్య జెడ్పి హెచ్ఎస్ లో స్వచ్ఛ పాఠశాల కార్యకర్తగా మారారు. ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలను స్వచ్ఛ పాఠశాల పేరుతో శుభ్రం చేసే పనికి శ్రీకారం చుట్టారు. తన పార్లమెంట్ పరిధిలోని ప్రతి పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలంటూ బండి సంజయ్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం నియోజకవర్గ వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలంతా కలిసి తమ తమ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశుభ్రం చేశారు. సొంతంగా చీపురు తెచ్చుకుని, క్లాత్, మగ్గు, బకెట్ తెచ్చుకుని తరగతి గదులను క్లీన్ చేశారు. అందులో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ సైతం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేశారు. స్వయంగా చీపురు పట్టి ఊడ్చారు. పైపు నీళ్లతో తరగతి గదిని క్లీన్ చేశారు. ఆ తరువాత శుభ్రంగా తుడిచారు. విద్యార్థులు కూర్చునే టేబుల్ కింద దుమ్ము ధూళి లేకుండా క్లీన్ చేశారు. తరగతి గదిలోని మూలమూలకు వెళ్లి చీపురు పట్టి ఊడ్చారు. నీళ్లతో క్లీన్ చేశారు. తరగతి ఆవరణలోనూ నీళ్లు చల్లారు. నీళ్లు చల్లి తరగతి గదులను పరిశుభ్రం చేస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్. కేంద్ర మంత్రి పిలుపు మేరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛ పాఠశాల పేరుతో తరగతి గదులను బీజేపీ కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజలు శుభ్రం చేశారు. నీళ్లతో క్లీన్ చేశారు. చాలా చోట్ల కార్యకర్తలు సొంతంగా చీపురు, మగ్గు, బకెట్, క్లాత్ తీసుకొచ్చి శుభ్రం చేయడం కన్పించింది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ మోదీ 12 ఏళ్ల పాలనను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా వివిధ వర్గాలను కలుస్తున్నాం. అనేక సభలు, సమ్మేళనాలు నిర్వహిస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా 'స్వచ్ఛ పాఠశాల పేరుతో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అన్ని పాఠశాలలను పరిశుభ్రం చేయాలని నిర్ణయించాం. రాజకీయాలకు అతీతంగా మన పాఠశాలను మనం శుభ్రం చేసుకుందామని కోరాం. స్ఫూర్తిదాయకమైన సేవా కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరిస్తున్నారు. టీచర్లు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు కూడా పాల్గొని తమ వంతు బాధ్యతను నెరవేరుస్తున్నారు. శుక్రవారం ఏ స్కూల్ ను ఎవరెవరు శుభ్రం చేయాలనే విషయంపై శుక్రవారం నే టిఫిన్ బైఠక్' నిర్వహించాం. అందులో భాగంగా పాఠశాలలను శుభ్రం చేస్తున్నాం. దీంతోపాటు పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరుతూ సోమవారం గ్రామాలు, మండలాల వారీగా ర్యాలీలు కూడా నిర్వహించబోతున్నాం. ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నది నా సంకల్పం. అందులో భాగంగానే ప్రభుత్వ స్కూళ్లలో టెన్త్ చదివే విద్యార్థులందరికీ ఈసారి కూడా సైకిళ్లు అందించబోతున్నాం. టెన్త్ విద్యార్థులందరికీ నా వేతనం నుండి పరీక్ష ఫీజు చెల్లిస్తా.

## హ్యూమన్ రైట్స్ జిల్లా చైర్మన్‌గా దేవోల్లా రాములు...



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 13. (ప్రజాజ్యోతి)** హ్యూమన్ రైట్స్ యాంటీ కార్పొరేషన్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా చైర్మన్‌గా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామానికి చెందిన దేవోల్లా రాములు ఎన్నికయ్యారు. ఇట్టి కార్యవర్గ సమావేశం సికింద్రాబాద్ అమృతవాణి నిలయంలో ఏర్పాటు చేశారు.ఈ మేరకు దేవోల్లా రాములు కు నియమాకపత్రాన్ని హ్యూమన్ రైట్స్ నేషనల్ ఫౌండర్ డైరెక్టర్ సాల్మన్ రాజ్, డైరెక్టర్ రవికుమార్ లీగల్ వింగ్ చైర్మన్ ఊర్మిళ రాణి పాత్రో మరియు స్టేట్ చైర్మన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండ ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ మంజుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగాదేవోల్లా రాములు మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణకు తనవంతు కృషి చేస్తానన్నారు.మానవ హక్కులు (హ్యూమన్ రైట్స్) అంటే మనిషిగా జన్మించిన ప్రతి ఒక్కరికీ, ఎలాంటి వివక్ష లేకుండా (కుల, మత, వర్గ, లింగ భేదాలు లేకుండా) సంక్రమించే ప్రాథమిక హక్కులు మరియు స్వేచ్ఛ. ఇవి ప్రతి మనిషి గౌరవంగా జీవించడానికి అవసరమైన న్యాయం మరియు సమానత్వాన్ని అందిస్తాయని తెలిపారు.

## చుక్కలు చూపించిన బైకర్
## ఆర్టీసీ డ్రైవర్ తగ్గని పరిస్థితి

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ఓ ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యానికి, ఓ సామాన్య బైకర్ సాహసానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ట్రాఫిక్ నిబంధనలను బేఖాతరు చేస్తూ రాంగ్ రూట్‌లో బస్సును నడిపిన డ్రైవర్‌కు ఆ బైకర్ అడ్డుగా నిలిచి, చివరికి బస్సును వెనక్కి తిప్పేలా చేసి హీరోగా నిలిచాడు.వివరాల్లోకి వెళితే.. నగరంలోని రద్దీ ప్రాంతంలో ఓ ఆర్టీసీ డ్రైవర్ ట్రాఫిక్‌కు ఎదురుగా, రాంగ్ రూట్‌లో వేగంగా బస్సును నడుపుకుంటూ వచ్చాడు. అదే సమయంలో అటుగా వస్తున్న ఓ యువకుడు ఇది గమనించి ఏమాత్రం భయపడలేదు. తన బైక్‌ను ఆ బస్సుకు సరిగ్గా ఎదురుగా ఆపేశాడు. బస్సు వేగానికి ఇతరులు పక్కకు తప్పుకున్నా, అతను మాత్రం వెనకడుగు వేయలేదు.దీంతో ఆగ్రహానికి గురైన డ్రైవర్ బస్సును కుడివైపునకు తిప్పి ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించాడు. కానీ, ఆ బైకర్ కూడా పట్టువదలకుండా బస్సు వెళ్లే మార్గానికి మళ్లీ తన బైక్‌ను అడ్డంగా పెట్టాడు. దీంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. బైకర్ చర్యను చూసి రోడ్డుపై ఉన్న ఇతర వాహనదారులు కూడా అతనికి మద్దతుగా నిలిచారు.చుట్టూ జనం చేరడం, బైకర్ ఏమాత్రం తగ్గకపోవడంతో ఆర్టీసీ డ్రైవర్‌కు పరిస్థితి అర్థమైంది. చేసేదేమీ లేక, బస్సును నెమ్మదిగా వెనక్కి తిప్పక తప్పలేదు. ఈ నడిరోడ్డు హైడ్రామాను అక్కడున్న వారు తమ సెల్‌ఫోన్లలో చిత్రీకరించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు బైకర్ ధైర్యాన్ని మెచ్చుకుంటూ కామెంట్లు పెడుతున్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ఆర్టీసీ డ్రైవర్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## బంజారాహిల్స్‌లో దౌర్జన్యం..
## ట్రాఫిక్ పోలీసుపై చేయి చేసుకున్న అధికారులు!

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో విధి నిర్వహణలో ఉన్న ఒక ట్రాఫిక్ కానిస్టేబుల్‌పై ఇద్దరు జీహెచ్‌ఎంసీ అధికారులు దాడికి పాల్పడటం తీవ్ర సంచలనం సృష్టించింది. నిబంధనలకు విరుద్ధంగా వెళుతున్న వాహనాన్ని అడ్డుకోవడంతో, వారు తనపై భౌతిక దాడికి దిగారని బాధితుడు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.జూన్ 11, గురువారం నాడు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లూసిడ్ బైలేన్‌లో ట్రాఫిక్ కానిస్టేబుల్ ఇ. శ్రీశైలం విధులు నిర్వర్తిస్తున్నారు. ఆ రహదారిపై నాలుగు చక్రాల వాహనాల ప్రవేశం నిషిద్ధం. అయితే, ఆ సమయంలో అటుగా వచ్చిన ఒక గ్రీన్ కలర్ క్రెటా కారును శ్రీశైలం నిలిపివేశారు. దీంతో కారులో ఉన్న జీహెచ్‌ఎంసీ అసిస్టెంట్ ఇంజనీర్, అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ సహాయకుడు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు.కారు డ్రైవర్ తనను దుర్భాషలాడటమే కాకుండా, ఉద్యోగం నుంచి తొలగిస్తానంటూ బెదిరింపులకు పాల్పడినట్లు శ్రీశైలం తన ఫిర్యాదులో పేర్కొన్నారు. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు ప్రయత్నించగా, తనపై చేయి చేసుకుని కాలితో తన్నారని ఆరోపించారు. అనంతరం వారు బారికేడ్లను తొలగించి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటనను శ్రీశైలం తన మొబైల్ ఫోన్‌లో చిత్రీకరించగా, సదరు వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది.బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిని అడ్డుకోవడం, దాడి చేయడం, శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం మరియు బెదిరింపులకు పాల్పడటం వంటి అభియోగాలపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. నిందితులైన ఇద్దరు అధికారులను విచారణకు పిలిపించామని, ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు.

## ఈషా సింగ్‌కు సత్కారం

**హైదరాబాద్ :** మ్యూనిచ్లో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ 2026లో మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్లో స్వర్ణపతకం గెలుపొంది ప్రపంచ రికార్డు సృష్టించిన ప్రపంచ ఛాంపియన్, షూటర్, అర్జున అవార్డీ ఈషా సింగ్ 'మీట్ అండ్ గ్రీట్' కార్యక్రమం బంజారాహిల్స్ లోని లీలా హోటల్లో జరిగింది. లైఫ్ స్పాన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జయేశ్ రంజన్, గౌరవ అతిథులుగా రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ వైస్ ఛైర్పర్సన్, ఎండీ, ఐఎఫ్ఎస్ అధికారిణి సోనీ బాలదేవి, నగరంలోని బ్రిటీష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్, లైఫ్ స్పాన్ సంస్థ వ్యవస్థాపకుడు డా. నరేంద్ర రామ్ నంబుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈషా సింగ్ ను సత్కరించారు

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు
## ఘన స్వాగతం

**కరీంనగర్ :** మంచిర్యాల జిల్లా పర్యటనకు వెళ్తూ మార్గమధ్యంలో కరీంనగర్ చేరుకున్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొద్దిసేపు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఆగారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఇతర ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి జిల్లాలోని తాజా పరిస్థితులు, జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించారు.జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్, ఆర్డీవో షర్మిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ‘పెద్ది’ బాక్సాఫీస్ దూకుడు .. 9 రోజుల్లో రూ.366 కోట్ల గ్రాస్, 400 కోట్ల క్లబ్‌కు చేరువ!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా నటించిన ‘పెద్ది’ బాక్సాఫీస్ వద్ద విజయవంతమైన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సన తెరకెక్కించిన ఈ ఎమోషనల్ స్పోర్ట్స్ డ్రామా ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పొందుతూ భారీ వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ రెస్పాన్స్ అందుకున్న ఈ చిత్రం ఇప్పుడు రామ్ చరణ్ కెరీర్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన సోలో చిత్రంగా నిలిచే దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా సంచలన వసూళ్లు నమోదు చేసిన ‘పెద్ది’ తాజాగా మరో కీలక మైలురాయిని అందుకుంది. సినిమా విడుదలై తొమ్మిది రోజులు పూర్తయిన సందర్భంగా చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా కలెక్షన్ల వివరాలను ప్రకటించింది. మేకర్స్ వెల్లడించిన సమాచారం ప్రకారం, ‘పెద్ది’ ప్రపంచవ్యాప్తంగా తొలి తొమ్మిది రోజుల్లో ఏకంగా రూ.366 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఈ భారీ వసూళ్లతో రామ్ చరణ్ కెరీర్‌లో ‘పెద్ది’ రెండో అతిపెద్ద గ్రాసర్‌గా నిలిచింది. ముఖ్యంగా సోలో హీరోగా చరణ్ నటించిన చిత్రాల్లో అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా ఇది రికార్డు సృష్టించింది. గ్రామీణ నేపథ్యం, క్రీడా అంశాలు, భావోద్వేగాలతో కూడిన కథ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి సినిమాకు మంచి ఆదరణ లభిస్తోంది. ప్రస్తుతం వీకెండ్ బుకింగ్స్ కూడా ఆశాజనకంగా ఉన్నట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తర భారతదేశం, విదేశీ మార్కెట్లలో కూడా సినిమా మంచి వసూళ్లు నమోదు చేస్తోంది. ఈ నేపథ్యంలో ‘పెద్ది’ త్వరలోనే రూ.400 కోట్ల గ్రాస్ క్లబ్‌లోకి చేరడం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. తెలుగు వార్తలు వీకెండ్ ముగిసే నాటికి ఈ చిత్రం 400 కోట్ల మార్కును అందుకుంటుందా లేదా అనే అంశంపై సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ప్రస్తుతం మార్కెట్‌లో పెద్ద సినిమాల పోటీ లేకపోవడం, కుటుంబ ప్రేక్షకుల మద్దతు కొనసాగుతుండటం ‘పెద్ది’కి అదనపు బలంగా మారింది. ఈ చిత్రంలో రామ్ చరణ్ నటనకు ప్రేక్షకులతో పాటు విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు లభిస్తున్నాయి. పాత్రలో ఆయన చూపించిన భావోద్వేగాలు, క్రీడాకారుడిగా చేసిన పరివర్తన సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా కథను తెరకెక్కించిన తీరు కూడా ప్రత్యేక ప్రశంసలు అందుకుంటోంది. ‘పెద్ది’ బాక్సాఫీస్ ప్రయాణం ఇంకా కొనసాగుతుండటంతో, రాబోయే రోజుల్లో మరిన్ని రికార్డులు సృష్టించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు అందరి దృష్టి రూ.400 కోట్ల క్లబ్‌పై నిలిచింది. ఈ మైలురాయిని సినిమా ఎంత వేగంగా చేరుకుంటుందో చూడాలి.

# తన పేరుతో సైబర్ మోసాలు.. నకిలీ నంబర్‌ను షేర్ చేస్తూ అభిమానులను హెచ్చరించిన హీరోయిన్ మీనాక్షి చౌదరి!



‘లక్కీ భాస్కర్’ సినిమా ఘనవిజయంతో టాలీవుడ్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న కథానాయిక మీనాక్షి చౌదరి తాజాగా ఒక పెద్ద సైబర్ మోసంపై స్పందించారు. తన పేరుతో కొందరు కేటుగాళ్లు ప్రజలను, అభిమానులను బురిడీ కొట్టించడానికి ప్రయత్నిస్తున్నట్లు ఆమె గుర్తించారు. తనలా నటిస్తూ మోసాలకు పాల్పడుతున్న ఒక గుర్తుతెలియని వ్యక్తి వ్యవహారాన్ని సోషల్ మీడియా వేదికగా బయటపెడుతూ ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సదరు నకిలీ వ్యక్తి వాడుతున్న ఫోన్ నంబర్‌ను స్క్రీన్ షాట్ తీసి తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో మీనాక్షి పోస్ట్ చేశారు. ఈ నంబర్ నుండి ఎవరికైనా మెసేజ్‌లు లేదా ఫోన్ కాల్స్ వస్తే నమ్మవద్దని, వెంటనే ఆ నంబర్‌ను బ్లాక్ చేసి రిపోర్ట్ చేయాలని కోరారు. అది తన నంబర్ కాదని స్పష్టం చేసిన ఆమె, ఈ మోసాన్ని సకాలంలో గుర్తించి తన దృష్టికి తీసుకువచ్చిన నెటిజన్లకు, అభిమానులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇక సినిమాల విషయానికి వస్తే, మీనాక్షి చౌదరి ప్రస్తుతం టాలీవుడ్‌లో వరుస క్రేజీ ప్రాజెక్ట్‌లతో ఫుల్ బిజీగా ఉన్నారు. అందులో ముఖ్యంగా అక్కినేని నాగచైతన్య కథానాయకుడిగా నటిస్తున్న ‘వృషకర్మ’ చిత్రంపై సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీక్ దండు దర్శకత్వంలో మైథలాజికల్ థ్రిల్లర్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది.



# ‘మా ఇంటి బంగారం’కు బాక్సాఫీస్ దగ్గర బిగ్ అడ్వాంటేజ్.. సమంత సినిమాకు పోటీ తగ్గిందా?

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్న ‘మా ఇంటి బంగారం’ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకురాలు నందిని రెడ్డి తెరకెక్కించిన ఈ లేడీ ఓరియెంటెడ్ చిత్రంపై ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల విడుదలైన పోస్టర్లు, టీజర్, ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. అయితే ఇప్పుడు ఈ చిత్రానికి బాక్సాఫీస్ పరంగా మరో భారీ ప్లస్ పాయింట్ దక్కినట్లు సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మొదట ‘మా ఇంటి బంగారం’ విడుదల సమయంలో కొన్ని క్రేజీ సినిమాలు కూడా బరిలోకి దిగనున్నట్లు వార్తలు వినిపించాయి. ముఖ్యంగా అక్కినేని హీరో నటిస్తున్న ‘లెనిన్’ సినిమా అదే సమయంలో విడుదలవుతుందని భావించారు. అయితే తాజా సమాచారం ప్రకారం ఆ చిత్రం విడుదల వాయిదా పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్యాచ్ వర్క్ పూర్తికాకపోవడం, థియేట్రికల్ బిజినెస్‌కు సంబంధించిన చర్చలు ఇంకా కొనసాగుతుండటంతో నిర్మాతలు విడుదల తేదీపై పునరాలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. సినీ వర్గాల సమాచారం మేరకు ‘లెనిన్’ జూన్ చివరి వారానికి బదులుగా జూలైలో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ అదే జరిగితే ‘మా ఇంటి బంగారం’కు బాక్సాఫీస్ వద్ద పెద్దగా పోటీ ఉండకపోవచ్చని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ముఖ్యంగా తొలి రెండు వారాల పాటు ప్రేక్షకుల దృష్టిని పూర్తిగా ఆకర్షించే అవకాశం ఈ చిత్రానికి లభించవచ్చని భావిస్తున్నారు. సినిమా విడుదలైన మొదటి వారంలో పాజిటివ్ టాక్ అందుకుంటే, రెండో వారంలో కూడా వసూళ్ల పరంగా బలంగా నిలిచే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పెద్ద సినిమాల పోటీ తగ్గడం సమంత సినిమాకు అదనపు బలంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. హాలీవుడ్ యాక్షన్ క్లాసిక్ ‘కిల్ బిల్’ తరహా యాక్షన్ ఎలిమెంట్స్‌ను తెలుగు కుటుంబ కథాంశంతో మేళవించి ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు ప్రచారం జరుగుతోంది. అలాగే పాత్రలో రెండు భిన్న కోణాలు ఉండనున్నాయని, అవి కథలో కీలక మలుపులకు కారణమవుతాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో సమంత అభిమానుల్లో సినిమాపై మరింత ఆసక్తి పెరిగింది. ఈ చిత్రం సమంత కెరీర్‌లో కూడా ఎంతో కీలకమైనదిగా భావిస్తున్నారు. ఎందుకంటే స్టార్ హీరోల సహకారం లేకుండా పూర్తిగా ఆమె ఇమేజ్, నటన, కథ బలంపై సినిమా రూపొందుతోంది. లేడీ ఓరియెంటెడ్ జానర్‌లో భారీ స్థాయిలో తెరకెక్కిన ఈ చిత్రం విజయవంతమైతే సమంత కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచే అవకాశం ఉంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967